క్లుప్తంగా

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా మహిళా అధికారులు

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర శుభాకాంక్షల సందడి నెలకొంది. సోమవారం పట్టణ పర్యటన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీశ్‌రావును అన్ని వర్గాల వారు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. కొత్త సంవత్సరం సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛాలు, మొక్కలు ఇచ్చి, స్వీట్స్ అందించారు. మరోవైపు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నూతన సంవత్సర కేలండర్లను మంత్రి ఆవిష్కరించారు. జిల్లా టీఎన్జీఓ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజితవేణుగోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంపత్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, కౌన్సిలర్లు తిరుమల్, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.
దుబ్బాక: ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును రాయపోల్ మండల జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్రానికి మొదటి మహిళా సీఎంగా రానున్న రోజుల్లో వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టనుందని వైఎస్సార్‌టీపీ సిద్దిపేట నియోజకవర్గ కన్వీనర్ ఎదుల్ల నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం షర్మిల చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. త్వరలో ప్రారంభం కానున్న పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలని కోరారు. తెలంగాణలో ప్రజలు, నిరుద్యోగులు, రైతులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. వారి పక్షాన పోరాడతామన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కాసర్ల లింగారెడ్డి పాల్గొన్నారు.

మసీద్ ప్రారంభం



మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ కొక్కుల కీర్తి నూతన మసీద్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పురాతన మసీద్ స్థానంలో నూతన మసీద్ నిర్మాణం చేపట్టి రంజాన్ మాసానికి ముందు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లింలు తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి జన్మదిన వేడుకలు



చేర్యాలలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మనోచేతన దివ్యాంగుల స్కూల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, మల్లేశం, మల్లేశం, ఎండీ.ఖాజా, యాదగిరి, ఆదినారాయణ, ఉపేందర్, శ్రీనివాస్, దుర్గయ్య, రమేశ్, నవాజ్, సలీం, యాదగిరి, కిష్టయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.
కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, జంగని రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. ముక్కోటి ఉత్సవం

- ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు
- ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు



హుస్నాబాద్: సీతారామచంద్రస్వామికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, భక్తులు

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సోమవారం ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం కల్పించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం 4 గంటలకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్నారు.
నంగునూరు(సిద్దిపేట): నంగునూరు, కోనాయిపల్లి, పాలమాకుల గ్రామాల్లోని వేంకటేశ్వరాలయాల్లో నిర్వాహకులు సోమవారం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.
వర్గల్(గజ్వేల్): వర్గల్ వేణుగోపాలుడి కోవెలలో సోమవారం వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవం పురస్కరించుకొని వేణుగోపాల స్వామివారు రుక్మిణీ, సత్యభామ సమేతంగా వైకుంఠ ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. పర్వదిన వేడుకల్లో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి, అయ్యప్ప ఆలయాలతో పాటు నాగపురి వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 4 గంటల నుంచి భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరారు. పట్టణ కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్‌రెడ్డి, నాగపురి వేణుగోపాలస్వామి ఆలయంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ దంపతులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.
దుబ్బాకటౌన్: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన దుబ్బాక బాలాజీ ఆలయానికి సోమవారం ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి దంపతులతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎంజేబీ ట్రస్టు అధినేత మద్దుల నాగేశ్వర్‌రెడ్డి దంపతులు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, మాజీ మంత్రి ముత్యంరెడ్డి సతీమణి విజయలక్ష్మితో పాటు పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు.
గజ్వేల్‌రూరల్: పట్టణంలోని గోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా సోమవారం తెల్లవారుజామున దివ్య ప్రభంజ సేవాకాలం, ఆరాధన, బాలభోగనివేదన, చాతుముర్రై, శ్రీవారి పల్లకీసేవ కార్యక్రమాలను నిర్వహించగా.. భక్తులు సువర్ణ పుష్పార్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో పాటు భక్తులు ఉత్తరద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు.
దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వీధుల గుండా స్వామివారి విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు.



గజ్వేల్‌రూరల్: స్వామివారిని దర్శించుకుంటున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని పుల్లూరుబండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఘనంగా ఉత్తర ద్వార దర్శనం వేడుకలు జరిగాయి. లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆలయ వైదిక నిర్వాహకులు కలకుంట్ల కృష్ణమాచారి, వీణాచారి, వేణుగోపాలాచారి, నారాయణాచార్యులు, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ఊరేగించారు. అనంతరం భక్తులకు అనుమతిచ్చారు.
హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి రామాలయంలో సోమవారం ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఈ నెల 14న గోదారంగనాయకుల కల్యాణం నిర్వహిస్తున్నామని అర్చకులు వెంకటరామకృష్ణ తెలిపారు.



హుస్నాబాద్‌రూరల్: రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



దుబ్బాక: స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు



గజ్వేల్‌రూరల్: వేంకటేశ్వరాలయంలో జడకొప్పు ఆడుతున్న మహిళా భక్తులు



దుబ్బాకటౌన్: బాలాజీ ఆలయంలో..



చేర్యాల(సిద్దిపేట): స్వామివారికి పూజలు చేస్తున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి దంపతులు



వర్గల్(గజ్వేల్): ఉత్తర ద్వారంలో వేణుగోపాలుడు



సిద్దిపేటరూరల్: స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

సీపీకి న్యూ ఇయర్ గ్రీటింగ్స్



సీపీ శ్వేతకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, తదితరులు

సిద్దిపేటకమాన్: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ శ్వేతను కలిసి మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిద్దిపేటలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్‌రెడ్డి, సహ అధ్యక్షుడు నిమ్మ సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లేశం, అర్బన్ కార్యదర్శి పోతుల సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాసు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అధికారులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ అధికారులు

సిద్దిపేటరూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయా విభాగాల అధికారులు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో కూడా అధికారులందరి సమన్వయంతో ముందుకు సాగుతూ జిల్లాను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు .

గ్రంథాలయాలు.. విజ్ఞానానికి నిలయాలు



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలుగా నిలుస్తాయని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె ప్రాథమిక పాఠశాలలో రూం టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో సర్పంచ్ కాలేరు శ్రీనివాస్‌తో కలసి సోమవారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులను మరింతగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని కోరారు. అందివచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, తహసీల్దార్ వీరేశ్, ఎంఈఓ ప్రభుదాస్, ఉపసర్పంచ్ మానసరంజిత్, హెచ్‌ఎం అబ్రహం, వార్డుసభ్యుడు చంద్రం, టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కాలనీని అభివృద్ధి పథంలో నిలపాలి

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



సోలార్ పవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 3వ వార్డులో బీటీరోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 3వ వార్డులోని బయ్యారం రాజు ఏర్పాటు చేసుకున్న సోలార్ పవర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, అక్తర్ పటేల్, తిరుమల్‌రెడ్డి, పుట్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

నంగునూరు(సిద్దిపేట): తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం కేలండర్ సంఘం రాష్ట్ర బాధ్యుడు వంగ నర్సింహారెడ్డి సోమవారం నంగునూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జయపాల్‌యాదవ్, రాములు, వీరారెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

గజ్వేల్‌రూరల్: యువతీ, యువకులు తమలోని ప్రతిభను చాటుకునేందుకు జిల్లాస్థాయి యువజనోత్సవాలు మంచి అవకాశాలని, ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4న సిద్దిపేటలోని విపంచి కళామండపంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జానపద నృత్యం(బృందం), జానపద గేయాలు(బృందం), ఉపన్యాస పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనే యువతీ, యువకులు 15 నుంచి 29ఏళ్లలోపు ఉండి జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. ఆసక్తిగల యువతీ, యువకులు తమ పూర్తి వివరాలను ఈనెల 3వ తేదీ సాయంత్రంలోగా యువజన సర్వీసుల కార్యాలయంలో అందజేయాలని, వివరాలకు 7780577861, 9014580816 నంబరులో సంప్రదించాలన్నారు.

నారుమడిని కాపాడుకోవాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామునిపట్ల, గోనెపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో సోమవారం యాసంగిలో వరిసాగు చేసేందుకు సిద్ధం చేసిన వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. జింకు లోపంతో ఆకులపై ఏర్పడిన తుప్పు మచ్చల నివారణకు జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి కార్బెడాజిమ్, మాంకోజేబ్ మిశ్రమం మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. కాండం తొలుచు పురుగు భారీ నుంచి కాపాడుకోవడానికి కార్బోఫురాన్ 3జీ గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని, సూచనలు పాటిస్తే లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట ఏఈఓలు, రైతులు ఉన్నారు.

పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న వేణు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆత్మకూరి హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వేణు మాట్లాడుతూ.. మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట, నంగునూరు, బచ్చన్నపేట మండలాలకు చెందిన విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక చదువు మానేసే పరిస్థితి నెలకొందన్నారు. పట్టణ కేంద్రంలో పీజీ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థుల ఉన్నత చదువులు సజావుగా సాగుతాయన్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే పోస్ట్ మెట్రిక్ వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు అఖిల్, నాయకులు రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా కాల్వ తీయడం సరికాదు



కాల్వను పరిశీలిస్తున్న ఎంపీటీసీ, గ్రామ నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధే ప్రజాసౌకర్యం కోసం వేస్తున్న రోడ్డు పనులను అడ్డుకుంటున్నారని గొల్లపల్లి ఎంపీటీసీ మహేష్‌యాదవ్, గ్రామస్తులు సందీప్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కృష్ణరెడ్డి, నర్సింలు, బాల్‌రెడ్డిలు మండిపడ్డారు. మండలంలోని గొల్లపల్లి నుంచి పలుగుగడ్డ వరకు మట్టిరోడ్డు సౌకర్యం ఉందని చెప్పారు. కాగా కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో బీటీరోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నారని చెప్పారు. కాగా గ్రామానికి చెందిన మండల జెడ్పీటీసీ తన ఇంటి ముందు నుంచి రోడ్డు ఉందని, రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగకుండా రోడ్డుకు అడ్డంగా కాల్వ తీయడం ఎంతవరకు సబబు అన్నారు. గతంలోనే ఇదే ప్రజాప్రతినిధి ఆదే రోడ్డుకు మరమ్మతులు చేశారని గుర్తు చేశారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

బీజేపీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

హుస్నాబాద్: బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులతో హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించే బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ నడ్డా హాజరవుతున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు తెలిపారు. సోమవారం బీజేపీ పట్టణ శాఖ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లతో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌బాబు మాట్లాడుతూ.. సమ్మేళన కార్యక్రమానికి ఏవిధంగా బూత్ అధ్యక్షులను సమన్వయం చేయాలో చర్చించి, బూత్ కమిటీని పూర్తిస్థాయిలో వేసి ఈ నెల 5వ తేదీన పట్టణ కమిటీకి అందజేయాలని సూచించినట్లు తెలిపారు. సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు తోట సమ్మయ్య, సతీష్, మహేష్కర్, శ్రావణ్ కుమార్, భీమేశ్వర్, రాజేందర్, నాగార్జున, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ అధికారులు

దుబ్బాకరూరల్: బ్యాంక్ రుణాలు తీసుకొని చెల్లించని వారి గురించి వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పై దుబ్బాక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత అధ్యక్షతన సర్పంచ్‌లకు, కౌన్సిలర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు బ్యాంక్ రుణం తీసుకొని నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వాటికి పెరిగిన వడ్డీలో నుంచి 25శాతం రాయితీ ఉంటుందన్నారు. దుబ్బాక, చిట్టాపూర్ ఏపీజీవీబీ బ్యాంక్‌లో 300లకు పైగా రైతుల రుణాలు కట్టకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇట్టి రైతులు బ్యాంకులను సంప్రదించాలని కోరారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు సంబంధించిన రైతుల జాబితా వివరాలు అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, కౌన్సిలర్లకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



చేర్యాల(సిద్దిపేట): పోలీస్ స్టేషన్‌లో నాయకులు

గజ్వేల్‌రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధుల విషయంలో ఆడుతున్న డ్రామాలకు వ్యతిరేకంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన ధర్నాకు వెళ్లనీయకుండా సోమవారం గజ్వేల్‌లో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, నాయకులు శివారెడ్డి, నక్క రాములుగౌడ్, బాబా, సాజిద్, రమేశ్, దార స్వామిలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ఖండిస్తున్నామన్నారు.
చేర్యాల(సిద్దిపేట): చేర్యాలలో అరెస్టయిన వారిలో పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేశ్, నాయకులు నర్సింగరావు, అతార్, యాదగిరి, ఖాజా, సంజీవులు, మల్లేశం, శ్రీనివాస్, నాగరాజు, దుర్గయ్య ఉన్నారు.
హుస్నాబాద్: గ్రామాభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి అన్నారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ.. సర్పంచ్‌లకు బిల్లులు ఇప్పించి న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చందు, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, శ్రీనివాస్, వల్లపు రాజు, నాయకులు సది, శ్రీకాంత్‌రెడ్డి, గాజుల చంద్రయ్య, రాజు, కిష్టస్వామి, రజిత తదితరులు ఉన్నారు.
దుబ్బాకటౌన్: ధర్నాకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డి, రాజిరెడ్డి, భరత్, శ్రీనివాస్, మధులు పోలీస్‌స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిపక్షాలపై అనుసరిస్తున్న అణచివేత ధోరణిని వీడకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.



హుస్నాబాద్: స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేటరూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం పోలీసులు నారాయణరావుపేట మండలంలోని నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గౌటి బాబేశ్, నాయకులు శ్రీనివాస్, నరేశ్, రమేశ్, యాదగిరి, రాజేశంగౌడ్, ప్రశాంత్ ఉన్నారు.
మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తూ నియంత పాలన సాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దెల రాజేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ నాయకులు నేరండ్ల వెంకట్‌గౌడ్, అగురం కనకారెడ్డి నేరండ్ల కిష్టాగౌడ్ ఉన్నారు.